

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



చిత్తూరులో..

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** నాలుగు లేబర్‌కోడ్స్ అమలు కోసం కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేయడం, శ్రామికవర్గంపై దాడి అని, దీన్ని రాష్ట్రాలు కూడా కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేయడం అప్రజాస్వామికమని యాజమన్యాలకు అనుకూలంగా తెచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బుధవారం నగరంలోని గిరింపేటలో సిఐటియు, ఏఐటీయూసీ, సిపిఐ, సిపిఎంల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ వలన కార్మికులు నష్టపోతారని, దీన్ని పూర్తిగా వ్యతిరేకించాలని కార్మికులు ఉద్యోగులు ప్రజలకి పిలుపునిచ్చారు. ఈ కోడ్‌లు కార్మికవర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, వీటిల్లో కనీస వేతనం నిర్వచనాన్ని అస్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. కార్మిక యూనియన్లకు సమ్మె చేసే హక్కును, వేతనాల కోసం యజమాన్యంతో చర్చించే హక్కునూ లేకుండా చేశారని విమర్శించారు. కార్మిక శాఖను పనికిరాని సంస్థగా మార్చేశారని, అధికారులను ఫెసిలిటేటర్లుగా పేర్కొన్నారని అన్నారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించలేదని, కార్మికరంగం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని, దాన్ని కూడా కేంద్రం పరిధిలోకి తీసుకుంటోందని విమర్శించారు. కేరళ వంటి రాష్ట్రాల్లోనూ ఇటువంటి అప్రజాస్వామిక చట్టాలు అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని, వీటిని అంగీకరించే ప్రసక్తే లేదని తెలిపారు. కార్మికవర్గంపై దాడి చేయడం అంటే మొత్తం ప్రజలపైదాడి చేయడమేనని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా వారిపై దాడి చేసిన ప్రభుత్వాలు ఏవీ కూడా మనుగడ సాధించలేదని హెచ్చరించారు. ఈ లేబర్ కోడ్స్ వలన అన్ని రకాల కార్మికులు ఉద్యోగులకు ప్రజలకి ప్రమాదమన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు జరిగే కార్యక్రమాల్లో ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చిత్తూరులో విద్యుత్ డిస్ట్రిక్ట్ స్టోర్ హమాలీల కడుపు కొట్టే విధంగా చిత్తూరు అధికార పార్టీ శాసనసభ్యులు అధికారపార్టీ కాంట్రాక్టర్లు ఇప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని దాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాస్, ఆనంద్, శివ, ఏఐటియుసి నాయకులు గోపి, విజయ్ కుమార్, విజయ గౌరీ బాలాజీ, కార్మికులు పాల్గొన్నారు.



నగరిలో..

**విజయపురం (నగరి):** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. కార్మికులు రాజ్యాంగ బద్ధంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు అమలుకు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు అవిశ్రాంత పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ రద్దును వ్యతిరేకిస్తూ పట్టణ పరిధిలో ఏఐటీయూసీ నేతలు, కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి వేలన్, ఏఐటియుసి నాయకులు బాషా, సతీష్, సుబ్రమణ్యం, నాగరాజు, సిరావుద్దీన్, నందకుమార్, రాజేంద్రన్ పాల్గొన్నారు.

**పలమనేరు:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని సిల్క్‌ఫారం వద్ద బుధవారం కార్మికులు హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఈనెల 22 నుంచి అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను కార్మికులపై బలవంతంగా రుద్దుతోందని వీటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులు, చట్టాలను కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాజా, నాయకులు రమేష్, జయంతి, శాంతమ్మ, ప్రతాప్, అంజి, హైదర్ కైరునిషా, రాణెమ్మ పాల్గొన్నారు.



పలమనేరులో..

కాణిపాకం ఛైర్మన్‌గా

## మణినాయుడు ప్రమాణస్వీకారం


ప్రమాణస్వీకారం చేస్తున్న ఛైర్మన్ మణినాయుడు, పాలకమండలి సభ్యులు

**ప్రజాశక్తి- ఐరాల:** శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవం బుధవారం దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయంలో ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈవో పెంచలకిషోర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామివారిని దర్శించుకుని ఆతర్వాత దేవస్థానం ఛైర్మన్ మణి నాయుడు ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. తరువాత ఒక్కొక్కరిగా పాలకమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, బివి.నరేష్, చంద్రకళ, అనసూయమ్మ, సుధాకర్ రెడ్డి, సంధ్యారాణి, సునీత, శివ ప్రసాద్, నాగరాజు నాయుడు, శ్రీపతి సతీష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కృష్ణవేణి, పద్మలత, వసంత, శ్రీవాణిలు ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షులు ఎన్నిక నిర్వహించి పాలకమండలి అధ్యక్షులుగా మణి నాయుడుని సభ్యులు అందరూ ఏకఅభిప్రాయంతో ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఈవోలు నూతన ఛైర్మన్‌ను దుశ్యాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సభ్యులందరికీ దేవస్థానం తరపున స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓలు, సూపరింటెండెంట్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజిటల్ నర్స్ సెంటర్ సిబ్బందికి శిక్షణ


డిజిటల్ నర్స్ సెంటర్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్న డిఎం అండ్‌హెచ్‌ఓ

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** సంజీవిని డిజిటల్ నర్స్ సెంటర్ చిత్తూరు జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్నందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరు డివిజన్లోని ఎంఎల్‌హెచ్‌పిలకు సీతమ్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో కంప్యూటర్ సిస్టం మెయింటెనెన్స్‌పై వారు చేయవలసిన విధులపై ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ బ్యాచ్‌కి ఐదు రోజులు పాటు ట్రైనింగ్ జరుగుతుందని, తర్వాత మరో బ్యాచ్‌కి ఐదు రోజులు టాటా కన్సల్టెన్సీ శ్రీహరీస్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ డిజిటల్ నర్స్ సెంటర్ ప్రారంభంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు గుండె వ్యాధులు, కేన్సర్, థైరాయిడ్, బిపి, షుగర్ వంటివాటికి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలపై, వయసు పైబడిన వారు ఎదుర్కొనే సమస్యలపై, అంటువ్యాధులపై ఎప్పటికప్పుడు కాల్‌సెంటర్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఉచిత ఆరోగ్య సేవలను అందించబడుతాయని తెలిపారు. ఈ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ఎవరైనా ప్రజలు అనారోగ్యం భారిన పడినవారు ఈ సెంటర్‌లో చికిత్స తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డిపిఎంఓ డాక్టర్ ప్రవీణ, డాక్టర్ అనూష, డాక్టర్ అనిల్ కుమార్, సీతమ్స్ ఇంజనీరింగ్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ డైరెక్టర్‌గా ప్రేమ్ కుమార్


ఏపీఐఐసీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రేమ్ కుమార్

**ప్రజాశక్తి- కుప్పం:** ఏపీఐఐసీ డైరెక్టర్‌గా కుప్పం టిడిపి మాజీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ బుధవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అమరావతిలో ఏపీఐఐసీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఐఐసీ ఛైర్మన్‌గా మంతెన రామరాజు అధ్యక్షతన ప్రభుత్వం నూతన కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కుప్పం టిడిపి నేత ప్రేమ్ కుమార్ డైరెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీఐఐసీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కుప్పం నుండి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాజశేఖర్, ఉడా ఛైర్మెన్ సురేష్ బాబు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బాబు, గుడుపల్లి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, రవి, బగిడి వెంకటేష్, బేటప్ప నాయుడు, విజయ్, పార్థసారథి, నాగేంద్ర, వెంకటా చలపతి పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు భూమిపూజ


రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** దర్గా సర్కిల్ నుండి ఇరువారం సర్కిల్ వరకు ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు బుధవరాం భూమిపూజ నిర్వహించి అధికారికంగా ప్రారంభించారు. నగర అభివృద్ధిలో కీలకమైన ఈ ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, నగరపాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పూర్తి అయితే ఈ మార్గంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. నగర రూపురేఖలను మార్చే ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్ట్ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించనుందన్నారు.

## వినాయకుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**ప్రజాశక్తి- ఐరాల:** శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో పెంచల కిషోర్ వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కోర్టు సిబ్బంది, కాణిపాకం ఎస్సై, పాల్గొన్నారు.



## 'సో మెనీ' ప్రమాదాలు

పోతురాజు

పాండే

- శ్రమజీవులే సమిధలు
- కానరాని భద్రతా ప్రమాణాలు
- అధికారులు మాక్‌డ్రిల్స్‌తో సరి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు పరిశ్రమల యాజమాన్యాలు చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మికుల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నాయి. తక్కువ వేతనాలకు లభిస్తున్నారనే కారణంతో.. కనీస విద్యాప్రమాణాలు, నైపుణ్య అర్హతలు లేని వలస కార్మికులను ప్రమాదకరమైన పరిశ్రమల్లో నియమిస్తున్నారు. దీంతో మానవ తప్పిదాలు, యాంత్రిక వైఫల్యాలతో వారి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఈ బాధితుల్లో జీవనోపాధి కోసం పొట్టచేత పట్టుకుని వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న శ్రమజీవులే అధికం. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ, కనీస వేతనాలు కల్పించకుండా వెట్టి తరహాలో ఈ పనులు చేయిస్తున్నప్పటికీ ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఏటా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటున 20 వరకు పరిశ్రమల్లో తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నట్లు కర్మాగారాల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో కనీసం పది మంది వరకు ప్రాణాలు పోగొట్టుకోవడమో, లేక అవయవాలు కోల్పోయి దివ్యాంగులుగా మారడమో జరుగుతోంది. కొన్ని ప్రమాదాలను, మరణాలను బయటకు పొక్కకుండా యాజమాన్యాలు నొక్కి పెడుతున్న పరిస్థితీ ఉంది. యాజమాన్యాలు కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని కార్మిక సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. దీనికితోడు అధికారుల పర్యవేక్షణ కొరవడటం కూడా వరుస పమాదాలకు కారణాలవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తిరుపతి జిల్లాలోని సిమెంటు, స్టీల్, టైల్స్, అల్యూమినియం, టీవీలు, బ్యాటరీ తయారీ, ఫార్మా, రసాయన పరిశ్రమల్లో ఇటీవల వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడం గమనార్హం.

### మాక్ డ్రిల్స్ తో సరి..!!

చాలా పరిశ్రమల్లో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టడం లేదు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం అధికారులు పర్యవేక్షణ కొరవడుతోంది. ఎప్పటికప్పుడు తనిఖీ చేసి ప్రమాదాలు జరగకుండా ఏ మేరకు చర్యలు తీసుకుంటున్నారనే అంశాలు ఎవరికీ తెలియదు. ఒకవేళ ఉల్లంఘనలు ఉంటే అక్కడికక్కడే సరిచేయించడమో లేక చర్యలు తీసుకోవడమో చేయాలి. తూ తూ మంత్రంగా కర్మాగారాల వద్ద అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. తాజాగా బుధవారం టైల్స్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడంతో, గూడూరు మండల పరిధిలోని మంగళపూర్ గ్రామ పంచాయతీలో ఉన్న కలర్‌షైన్ కోటెడ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో సిఆర్‌బిఎన్ మాక్ ఎక్సైజ్ జరుగుతుందని తహశీల్దార్ ఆర్‌వి ప్రసాద్ ఓ ప్రకటనలో ప్రకటించడం గమనార్హం.

### ఈ ఏడాది జరిగిన ప్రమాదాల వివరాలు

ఈ ఏడాది జనవరిలో పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద నిర్మించిన ఎమ్మెస్ అగర్వాల్ ఐరన్ పరిశ్రమ-2లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఓ బాయిలర్ పేలి 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

- అక్టోబర్ నెలలో ఏర్పేడు మండలంలోని సీఎంఆర్ అల్యూమినియం పరిశ్రమలో గ్యాస్ పైప్ లీకేజీ వల్ల ఏర్పడ్డ అగ్ని ప్రమాదంలో ఏడుగురు కార్మికులు గాయపడ్డారు.
- ఈ ఏడాదిలోనే పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో పని భారంతో ఓ కార్మికుడు మృతి చెందాడు.
- ఈసీఎల్ పరిశ్రమలో మూడు నెలల కిందట షీట్ వర్క్ చేస్తూ కింద పడి ఓ కార్మికుడు మృతి చెందాడు.
- ఏర్పేడు మండలంలోని వికతి మాల వద్ద మినుత్ బ్యాటరీ పరిశ్రమలో పేలుడు సంభవించి పలువురు కార్మికులు గాయపడ్డారు.
- డిక్సన్ టీవీల తయారీ పరిశ్రమలో అక్టోబర్ 3న ఫోర్త్ లిఫ్ట్ నుంచి ప్యాలెట్ మీద పడి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.
- నాయుడుపేట- మేనకూరు సెజ్ లోని అరబిందో ఫార్మా పరిశ్రమలో రెండు నెలల కిందట తొట్టెలో పడి ఓ కార్మికుడు మృతి చెందాడు.
- నాయుడుపేట- మేనకూరు సెజ్ లోని బ్రేక్స్ ఇండియా టీవీఎస్ పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఇటీవల పలువురు కార్మికులు గాయపడ్డారు.
- తాజాగా శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని సుధా సోమెని టైల్స్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి ఇద్దరు వలస కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయాల పాలయ్యారు.

### సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించాలి

**అంగేరి పుల్లయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు**



పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు మొదటి ప్రాధాన్యత నివ్వాలి. యాజమాన్యం సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించాలి. నిబంధనలుఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేయడమే తప్ప, ఏ పరిశ్రమ పైనా యాక్షన్ తీసుకున్న దాఖలా లేదు. పరిశ్రమాధిపతుల లాభాలవేటలో కార్మికులు సమిధలు అవుతున్నారు. ఎక్కువగా వలస కార్మికులు విగతజీవులవుతున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** దేశపౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం చిత్తూరు దర్గా సర్కిల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డివిఎంసి సభ్యులు నివాళు లర్పించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వి.రాజ్‌కుమార్, కమిటీ మెంబర్ ఎస్.మునస్వామి, జిల్లా దళిత ప్రజావేదిక స్టేట్ ప్రెసిడెంట్ కుమ్మిట ధనంజయరావు, తోట గోవిందం, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డిస్టిక్ ప్రెసిడెంట్ రాబర్ట్ ధనరాజ్, కురుక్షేత్రం ఎడిటర్ హరిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ మెంబర్లు పాల్గొన్నారు.

**చుడా కార్యాలయంలో** చుడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యాలయం సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్) నాయకులు 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు దర్గా సర్కిల్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు.

**రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ఎంపీ**

రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్రభవన్లో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి పిలుపునిచ్చారు. విజయం సీబీఎస్‌ఈ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే నరసింగరాయనిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధనంజయ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శరత్ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. బృందావన్ సీనియర్ సెకండరీ కళాశాలలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ ప్రియతేజ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు.

**ఎస్ఆర్ పురం:** మండలం వెంకటాపురం సచివాలయంలో స్థానిక సర్పంచ్ విజయ ఏకాంబరం ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

**సోమల:** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల కళాశాల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు ప్రతిజ్ఞ చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దపంజాణి:** రాజ్యాంగ దినోత్సవాన్ని స్మరిస్తూ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు మాలమహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళి అర్పించారు. అలాగే మండల తహశీల్దార్ హనుమంతు, రెవెన్యూ సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసనంపల్లి శివయ్య, యూత్ లీడర్ వెంకటేష్, గంగులప్పా, రంగప్ప పాల్గొన్నారు.

**కార్వేటినగరం :** స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు, అంబేద్కర్ చిత్రం గీసిన విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించారు. జై భీమ్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ రిటైర్డ్ టీచర్ పి.గురప్ప, అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ రాజకుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని డాక్టర్ వై.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, కళాశాల నుంచి భారతం మిట్ట వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

**యాదమరి:** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పార్థసారధి ఆధ్వర్యంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేంద్ర బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కె.గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో, కసిరాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజయపురం (నగరి):** భారత రాజ్యాంగం ప్రజల జీవనాడి అని ఆర్డీవో అనుపమ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. రిటైర్డ్ ఎంఈఓ జయరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువకులు, న్యాయ విద్యార్థులు సత్రవాడ అంబేద్కర్ విగ్రహం నుండి నగరి అంబేద్కర్ సర్కిల్ వరకు పాదయాత్ర చేశారు.

**శాంతిపురం:** బుధవారం మఠం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, సాంఘిక సంక్షేమ డిడి త్రివిక్రమ్, ఆర్డీవో శ్రీనివాసులు రాజు, తహశీల్దార్ ప్రకాష్, ఏపిఎం శ్రీనివాసులు, ఏపీవో రెడ్డమ్మ, ఈసీ శంకర్ పాల్గొన్నారు.

**బంగారుపాళ్యం:** మండల కేంద్రంలోని పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు మురళీకృష్ణ, గిరిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళి పాల్గొన్నారు

**కుప్పం:** కుప్పం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ విద్యార్థుల చేత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఏపీ మోడల్ స్కూల్, నడుమూరులో రాజ్యాంగ విలువలను వాటి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ వారందరితో ప్రతిజ్ఞ చేయించారు.

## అందుబాటులో ఉండాలి
### సచివాలయ సిబ్బందికి సర్పంచ్ సూచన


సచివాలయ సిబ్బందితో సమావేశమైన సర్పంచ్ రాజేంద్రన్

**ప్రజాశక్తి- కుప్పం:** కుప్పం మండలం కొట్టాలూరు పంచాయతీలో వివిధ సమస్యల నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజలకు వీలర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని సర్పంచ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. పంచాయతీ సచివాలయంలో స్థానిక అధికారులతో సర్పంచ్ రాజేంద్రన్ బుధవారం సమావేశమై సమస్యలపై చర్చించారు. కొట్టాలూరు పంచాయతీ కుప్పంకు దూరంగా ఉండటంతో వివిధ సమస్యల నిమిత్తం ప్రజలు నిత్యం సచివాలయానికి వస్తున్నారని వారికి అందుబాటులో ఉండాలన్నారు.

## సప్త ఛానల్ పరిశీలన


సప్త ఛానల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :** ఇరువారం వద్ద సప్త ఛానల్‌ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బుధవారం పరిశీలించారు. బండి బాట లో కారు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో స్కూటీపై స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. కాజూరు చెరువుకు నీరు అందించాలనే లక్ష్యంతో సప్త ఛానల్‌ను శుభ్రం చేసే పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. వేగంగా పనులు పూర్తి చేసి నీవా నది నుండి నీటిని సప్త ఛానల్ ద్వారా కాజూరు చెరువుకు మళ్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, కాజూరు బాలాజీ, కార్పొరేటర్ అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సహాయక పరికరాల గుర్తింపు శిబిరం

**ప్రజాశక్తి -శాంతిపురం:** కాన్పూ రు ఏఎల్ఐ ఎంసిఓ సంస్థ ఆధ్వర్యం లో వికలాం గులకు, వయో వృద్ధులకు అవసర మైన సహాయ క పరికరాల గుర్తింపు శిబిరాన్ని శాంతిపురం జూని యర్ కళాశాల ఆవరణలో బుధవా రం ఏర్పాటు చేశారు. శాంతిపురం, రామకుప్పం మండలాల నుండి అధిక సంఖ్యలో సహాయక పరిక రాల కోసం వికలాంగులు, వయోవృద్ధులు సుమారు 1250 మంది హాజరయ్యారు. వీరికి ఏఎల్ఐఎంసిఓ సంస్థ డాక్టర్లు పరిశీలించి, వారి వారి అవసరాలకు తగిన సహాయక పరికరాల నిమిత్తం 870 మందిని సిఫార్సు చేశారని తెలిపారు. వీటి విలువ సుమారు ఒక కోటి 20 లక్షలు వుంటుందని, ఈ పరికరాలను ఒక నెల లోపు మంజూరు చేస్తారని ఎంపీడీవో ఏపీ ఆర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ డిడి త్రివిక్రమ్, ఆర్డిఓ శ్రీనివాసులు రాజు, రామకుప్పం ఎంపీడీవో, తహశీల్దారు ప్రకాష్ బాబు, రాష్ట్ర లేబర్ బోర్డ్ డైరెక్టర్ విశ్వనాథనాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్, నాయకులు రాజేంద్ర, అనసూయ, శ్యామల, పివి నాగరాజు, గజేంద్ర, మంజునాథ పంచాయతీ కార్యదర్శులు అశ్వత్ నారాయణ, హరీష్ , స్వాతి, నరేష్, జయప్ప, ఏపిఎం శ్రీనివాసులు, ఏపీవో రెడ్డమ్మ, ఈసీ శంకర్, టిఏలు మునిరాజు, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ ప్రతినిధుల బృందం పర్యటన

**ప్రజాశక్తి-కుప్పం:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు డిని ఎంపిక చేయడానికి ఎస్ఎస్ఏ పేరుతో ఏఐసిసి ప్రారంభించిన సంస్థాగత బలోపేత కార్య క్రమంలో భాగంగా బుధవారం కుప్పంలో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం పర్యటించింది. తమిళనాడు మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టరు జైకుమార్, ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టరు దామోదర్ రావు, ఏపీసిసి వైస్ ప్రెసిడెంట్ రాంభూపాల్ రెడ్డి కుప్పంలో పర్యటించి స్థానిక కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఒక్కొక్కరి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామస్థాయి నాయకత్వ అంచనా నేపథ్యంలో డిసిసి అధ్యక్షుడిని నియమిస్తామని వారు తెలిపారు. గ్రామీణ స్థాయిలో పార్టీ నిర్మాణం కార్యకర్తల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు ఎలా ముందుకు సాగాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆవుల గోపి, నాలుగు మండలాల అధ్యక్షులు మునుస్వామి, సీనప్ప, సుబ్రహ్మణ్యం, రోహినప్ప, నిజాముద్దీన్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# శిథిల బావి

- భీకర కరువులోనూ నీరు అందించిన వైనం
- నేడు నిరాదరణతో నిండిన చెత్తాచెదారం
- చెదిరిపోతున్న 112 ఏళ్ల బావి చరిత్ర
- పునరుద్ధరించాలని వినతి


నిరాదరణకు గురై శిథిలావస్థకు చేరుకున్న చారిత్రక బావి

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** మండలం, తీర్థం గ్రామ పంచాయతీ పరిధిలోనితీర్థం గ్రామ పంచాయతీ కేంద్రంలో నడిబొడ్డున ఉన్న పురాతన 112 సంవత్సరాల క్రితం నిర్మించిన బావి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామమంతా వినియోగించిన ఈ బావి, దేవాలయాల అవసరాలకూ ప్రధాన నీటి వనరుగా ఉపయోగపడేదని , భీకర కరువుల్లోనూ నీటిని అందించిందని గుర్తు చేసుకున్నారు.

గ్రామస్తుల కథనం మేరకు..ఈ బావి నిర్మాణ రీతిలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. రెండు బావులను సొరంగంలా అను సంధానం చేయడం, ఒకటి కొద్ది లోతుగా, మరొకటి ఎక్కువ లోతుగా నిర్మించడం, అలాంటి సాంకేతికతతో ఈ ప్రాంతంలో మరే బావి లేదని వారు చెబుతున్నారు.

**భీకర కరువులోనూ ఎండని వైనం**

రాయలసీమలో భీకర కరువులు వచ్చినప్పటికీ ఈ బావి ఎప్పుడూ నీటితో నిండి కళకళలాడేదని పేర్కొంటున్నారు. ఇటీవల సంవత్సరాలలో బావిని పట్టించుకునే వారు లేకపోవడంతో పరిస్థితి

**నేడు నిరాదరణతో నిండిన చెత్తాచెదారం**

నేడు నిరాదరణతో రోజురోజుకూ దారుణంగా మారుతోందన్నారు. చుట్టుపక్కల చెత్తాచెదారం పేరుకు పోవడం, పిచ్చిమొక్కలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల ఈ చారిత్రాత్మక బావి తన గత వైభవం కోల్పోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**బావిని పునరుద్ధరించండి..**

‘ఈ పురాతన బావిని పునరుద్ధరించడం అత్యవసరం. పంచాయతీ దీనిపై వెంటనే చర్యలు తీసుకొని, శుభ్రత పనులు చేపట్టాలి. అవసరమైతే ప్రహరీ గోడ ఏర్పాటు చేసి సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామ ప్రజలు చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకుంటే ఈ బావి మళ్లీ పూర్వ వైభవాన్ని అందుకుంటుంది..’ అని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ప్రజలు చేసిన విజ్ఞప్తిపై పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



మాక్ పార్లమెంటులో పాల్గొన్న అతిథులు

## జెడ్‌పి హైస్కూల్లో మాక్ పార్లమెంట్

**ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు:** గంగాధర నెల్లూరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాక్ పార్లమెంట్ నిర్వ హించారు. ఈ సందర్భంగా బుధవారం ఎన్ రవి పాఠశాల లో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ ఆంజనేయులు శెట్టి హాజరయ్యారు. మాక్ పార్లమెంట్‌లో పదవ తరగతి విద్యార్థి జోత్న్స పార్లమెంట్ స్పీకర్‌గా, రూపేష్ ప్రధానమంత్రిగా, భవ్యశ్రీ ప్రతిపక్ష నాయకురాలుగా, మిగిలిన విద్యార్థులు పార్లమెంటు సభ్యులుగా, వివిధ శాఖ మంత్రులు గా చాలాచక్కగా పాత్రలు పోషించారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుబ్బరాయ శర్మ, పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రక్త పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు

**ప్రజాశక్తి-కుప్పం:** కుప్పం మున్సిపాల్టీ పరిధిలో ప్రతి ఒకరికీ రక్త పరీక్షలు నిర్వహి స్తామని రాష్ట్ర వన్నె కుల క్షత్రియ డైరెక్టర్ వేణుగోపాల్ పేర్కొ న్నారు. మున్సిపాల్టీలో వార్డుల వారీగా బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తున్నామని తెలిపారు. ఒకసారి రక్త పరీక్ష చేసుకుంటే 49 టెస్టులకు సంబంధించిన పూర్తి రిపోర్ట్ ఇస్తారని, ఇళ్ల వద్దకే వచ్చి ఉచితంగా రక్త పరీక్షలు చేసి వారి మొబైల్ నెంబర్లకే రిపోర్ట్ పంపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ శివ, దేవా, లోకేష్ పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న చిత్తూరు రూరల్ తహశీల్దారు కళ్యాణి

## కళ్యాణి బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి -చిత్తూరు యాదమరి:** చిత్తూరు రూరల్ మండలం తహశీల్దారుగా కళ్యాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిధిలోని భూ సమస్యలు పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## చేపల చెరువుల వేలం

- పంచాయతీకి రూ.37 వేల ఆదాయం
- నీరు లేక ఆరు చెరువుల వేలం నిలిపివేత

**ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి:** మండలంలోని పెద్ద చెల్లారగుంట పంచాయతీ పరిధిలో డిప్యూటీ తహశీల్దారు నాగార్జున, పంచాయతీ కార్యదర్శి గణేష్, సర్పంచ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ పరిధిలోని పది చెరువులకు పంచాయతీ ప్రాంగణంలో వేలం పాట నిర్వహించారు. ఇందులో ఆరు చెరువులు మాత్రమే వేలం పాటకు అర్హత వున్నాయని నిర్ధారించినిన వాటిలో మాత్రమే ప్రజలు పాల్గొన్నారు. వాటి వల్ల పంచాయతీకి 37 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. మిగిలిన ఆరు చెరువులు నీళ్లు లేని కారణంగా వేలంపాటలో అక్కడికి వచ్చిన మత్స్యకారులు, రైతులు వేలం పాటలో పాల్గొనలేదు.

# చట్టాలపై అవగాహన ఉండాలి: ఎస్ఐ


చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివశంకర్

**ప్రజాశక్తి-సోమల:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా విద్యార్థినులు ర్యాగింగ్ శక్తి యాప్, మాదక ద్రవ్యాలు , పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఏదైనా సమస్య వచ్చినప్పుడు112 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సోమల ఎస్ఐ శివశంకర్ సూ చించారు. మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చట్టాలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థు లు చదువుపైనే దృష్టి సారిం చాలని సెల్‌ఫోన్ వాడ కం తగ్గించాలని తల్లిదండ్రులు ఆశయాలను పిల్లలు నెర వేర్చాలని సూ చించారు. సమాజంలో రోజు రోజుకూ పెరు గుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి వుండా లన్నారు. అపరిచిత వ్యక్తు లు ఫోన్లు చేస్తే మాట్లాడకూడదని సూచించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి):** ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి కృష్ణ హెచ్చరించారు. ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు పథకాలు అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రంలో భాగంగా యాదమరి మండలం కినాటం పల్లి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వపాత్ర, ఏపీ ఏఐఎంఎస్ ఫార్మర్స్ యాప్ ప్రాముఖ్యతను రైతులకు వివ రించారు. వ్యవ సాయానికి సంబంధించిన సమా చారం డిజిటల్ రూపంలో పొందే విధా నాన్ని రైతులకు వివ రించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్పు, నీటి భద్రత , ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, మామిడి రైతులకుప్రభుత్వ చేయూత తదితర విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దీప, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈవో


విద్యార్థులు చదువును గమనిస్తున్న ఎంఈవో శివరత్నమ్మ

**ప్రజాశక్తి -సోమల:** పదవ తరగతి విద్యార్థులు విద్యా శక్తి పథకం ద్వారా సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించే ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని బాగా చదివి 10 పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని మండల విద్యాశాఖ అధికారిణి శివరత్నమ్మ కోరారు. బుధవారం పెద్ద ఉప్పరపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశక్తి నిర్వహణను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఏబిసి విద్యార్థులతో ఉదయం పూట తరగతులు నిర్వహించి సాయంత్రం బిసి స్టేజిలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం తనిఖీ




**ప్రజాశక్తి -సోమల:**మండల కేంద్రమైన సోమల సచివాలయం 1ని మండల ప్రత్యేక అధికారి సూరిబాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టరు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నెలవారి హాజరు నందు పలువురు సిబ్బంది సమయపాలన పాటించడం లేదంటూ సిబ్బంది రిజిస్టర్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విశ్వమాలిని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి):** తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా దేవాలయ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మత్స్యకారుల కాలనీలలో దేవాలయాలు నిర్మించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో కేటగిరీల వారీగా క్యాటగిరి. కనీసం ఐదు సెంట్ల స్థలం ఉంటే పది లక్షల రూపాయలు అందిస్తారు. 8 సెంట్లు కంటే ఎక్కువ స్థలం ఉంటే 15 లక్షల రూపాయలు కేటాయిస్తారు. 10 సెంట్లు కంటే ఎక్కువ స్థలం ఉంటే 20 లక్షలతో ఆలయాలు నిర్మిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ , మత్స్యకార కాలనీలలో నివసించే వారు ఎవరైనా వారి కాలనీలలో గతంలో గుడి లేకుంటే ప్రస్తుతం గుడి నిర్మించాలనుకున్నా వారు వివరాలకు చిత్తూరు, సంతపేటలోని కె చిట్టెమ్మ, దేవదాయ శాఖ సహాయక కమిషనర్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# క్రీడాస్థలం అభివృద్ధికి కృషి

రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్


క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి- కార్వేటినగరం :** డీఎంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ద్వారా కలెక్టర్‌తో చర్చించి నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ పేర్కొ న్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవ సమా వేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు ఏలుమలై, చంద్ర శేఖర్, దివాకర్, శివరాజు, విజయ్, రూపేష్, పాఠశాల కమిటీ ఛైర్మన్ త్యాగరాజు క్రీడా స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినం దించారు. డీఎంపురం పాఠశాల నుండి పది మంది విద్యార్థులను ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీ లకు ఎంపిక కావ డంపై పీడీ కిషోర్ కుమార్‌ను ప్రత్యే కంగా అభి నందిం చారు. ఆట స్థలం అభివృద్ధికి పంచా యతీ నిధులు మళ్లింపు గురించి పంచాయతీ సెక్రటరీ గోపీని పిలిచి చర్చించారు. రూ.10 లక్షలకు పైగా వెచ్చించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ కుమార్, హెచ్‌ఎం నాథముని రెడ్డి, పీడీ కిషోర్‌కుమార్, ఉపాధ్యా యులు రవి, బొజ్జా రాము, హరి, రాములు, సుమతి, మాలతి, సరస్వతి, రంజిత్ కుమార్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రైం న్యూస్


నదిలో స్నానానికి వెళ్లి మృతి చెందిన విజయ్‌కుమార్

## ఇరుముడి కోసం వచ్చి మృత్యువు ఒడిలోకి

- కర్ణాటక నుంచి వచ్చి ఆంధ్రాలో మృతి
- తండ్రి పోయిన సంవత్సరంలోనే కుమారుడు మృతి
- బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు

**ప్రజాశక్తి -కార్వేటినగరం:** చుట్టపు చూపుగా అమ్మమ్మ ఇంటికి వచ్చి ఓ యువకుడు మృత్యువు ఒడిలోకి చేరిన సంఘటన మండల పరిధిలోని బట్టువారిపల్లి గ్రామ సమీపంలోని కుశస్థలి నదిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. శ్రీరంగరాజపురం మండలం చొక్కమదురు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, హంస దంపతుల కుమార్తె భానుమతిని గంగాధర నెల్లూరు మండలం మహదేవ మంగళం గ్రామంలోని మురుగేష్‌రెడ్డికి ఇచ్చి వివాహం చేశారు. వారికి విజయకుమార్ (23) ఒకే సంతానం. అయితే వారు బెంగళూరులోని మరియప్పన్ పాళ్యంలో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం చొక్కమదురు గ్రామంలోని విజయకుమార్ మేనమామ ఆరుముగం అయ్యప్ప స్వామికి ఇరుముడి కట్టేందుకు చుట్టపు చూపుగా వచ్చి బుధవారం గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న కుశస్థలి నదిలో స్నానానికి వెళ్లి ఎంతకీ రాక పోవడంతో తమ సొంత పెద్ద ఎంతకీ విజయకుమార్ ఇంటికి రాకపోవడంతో వెతుక్కుంటూ వెళ్లారు. నది గట్టుపై విజయకుమార్ దుస్తులు కనిపించడంతో దగ్గరికి వెళ్లి చూడగా విజయకుమార్ అప్పటికే సుమారు 25 అడుగుల లోతు నదిలో మృతదేహమై కనిపించాడు. దీంతో కేకలు వేయడంతో గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని పుత్తూరులోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది, కార్వేటినగరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కారును ఢీకొన్న టిప్పర్
### యువకుడు దుర్మరణం

**ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం):** టిప్పరు కారును ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. బంగారు పాల్యం మండలం ఊటూరు గ్రామానికి చెందిన గోపి పెద్దపంజాణి మండలం శంకర్ రాయలపేట గ్రామంలో తమ మామ ఇంటికి అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం నిమిత్తం శంకరాల పేటకు కారులో వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో తమ సొంతూరుకు వెళుతుండగా గంగవరం మండలం బాలేపల్లి గ్రామం వద్ద టిప్పరు కారుకు ఢీకొంది. దీంతో కారులో వెళుతున్న గోపి (32) అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ప్రజాశక్తి-పలమనేరు:** పలమనేరు బైపాస్‌లో బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ద్విచక్రవాహనంలో వెళుతున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న గంగవరం 108 సిబ్బంది పైలెట్ బాబు, టెక్నీషియన్ వెంకటేష్ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులకి108 లోనే ప్రథమ చికిత్స చేశారు. అనంతరం పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. పలమనేరు పాతపేట జెండా మఠంకు చెందిన సాధు (15), జయలు (13) ఇద్దరూ బైపాస్ లో రెంట కుంట్ల సమీపంలో సర్వీసు రోడ్‌లో టార్పాలిను తో కప్పి ఉంచిన వరి ధాన్యం మూటలు కన్పించకపోవడంతో ద్విచక్రవాహనంపై వచ్చి వారు ఢీకొన్నారు. దీంతో ఒక్క సారిగా స్కూటరు నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యారు. దీన్ని దృష్టిలో వుంచుకుని రోడ్లలో ధాన్యాన్ని ఆరబెట్టవద్దని పలువురు కోరుతున్నారు.

## వన్నెకుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ భూపతి మృతి



భూపతి (ఫైల్ ఫొటో)

**ప్రజాశక్తి-రామకుప్పం:** రామకుప్పం మండల టిడిపి యువనేత, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వీర్నమల భూపతి( 34) బుధవారం దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. చిన్న వయసులోనే ఆ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, నియోజకవర్గ టిడిపి పెద్దల ప్రశంసలు పొంది పార్టీనే తన సర్వస్వంగా భావించి ఆ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన భూపతి ఇక లేడన్న వార్త ఆ పార్టీ శ్రేణులతో పాటు మండల ప్రజలు జీర్ణించు కోలేకపోతున్నారు. ఆ పార్టీ మండల నాయకులు ఆయన మృతికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునస్వామి, ఎన్ వెంకట రమణ, కామరాజు నాయక్, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, పత్ర నారాయణ, చిన్నికృష్ణ, చలపతి, రాజుపేట, నర్సింహులు , సీతాపతి, రామమూర్తి , కృష్ణా నాయక్, ఎంపీపీ సులోచన గురప్ప ,వైస్ ఎంపీపీ వెంకటరామ్ గౌడ, విశ్వనాథ్ , మహమ్మద్ రఫీ, రవి రెడ్డి,సుబ్రీ, బాలు, నాగభూషణం ,జై శంకర్, మనోహర్, రఘు, గజేంద్ర, అలివేలమ్మ పాల్గొన్నారు.

**చంద్రబాబు విచారం**

కుప్పం నియోజకవర్గం, వీర్నమల గ్రామానికి చెందిన రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వి భూపతి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం విచారం వ్యక్తం చేశారు. టిడిపికి వీరాభిమాని అయిన భూపతి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం బాధాకరమని అన్నారు. వార్డు మెంబర్‌గా, గ్రామపార్టీ అధ్యక్షుడిగా భూపతి సేవలందించారని అన్నారు. భూపతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## పలు వార్డుల సందర్శన



**ప్రజాశక్తి- పలమనేరు:** పలమనేరు అర్బన్ స్పెషల్ ఆఫీసర్ డి రవీంద్ర పలమనేరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డు సచివాలయాలను బుధవారం ఉదయం సందర్శించారు. ఉదయం 12 గంటలకు అర్బన్ స్పెషల్ ఆఫీసర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టరు రవీంద్ర , పలమనేరు పురపాలక సంఘంలోని టిఎస్ అగ్రహారం వార్డు సచివాలయం, ఆర్‌కె స్ట్రీట్ వార్డు సచివాలయం, గంటావూరు వార్డు సచివా లయాలను కమిషనర్ ఎన్‌వి రమణా రెడ్డితో కలసి సందర్శిం చారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి పుర పాలక సంఘ పరిధిలో అందిస్తున్న పారిశుద్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అందరు కార్యదర్శులు సమన్వ యంతో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, నిర్ణీత గడువులోపు వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వార్డు సచి వాలయాల రికార్డులను తనిఖీ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు రకాల సర్వేలను మరింత వేగంగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. ప్రధానంగా ప్రజా పరిష్కార వేదిక ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, ప్రజలతో ఎప్పుడు సక్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ ఎన్‌వి రమణా రెడ్డి, మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, బాబా, సచివాలయ సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతన్నలే దేశానికి వెన్నెముక: ఎంపీడీవో

**ప్రజాశక్తి -కార్వేటినగరం :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీవో టీ చంద్రమౌళి అన్నారు. బుధవారం ఆర్‌కెవిబి పేటలో అన్నదాత సుఖీభవ గురించి రైతులకు వివరించారు. ఎవరికైనా పథకం రాకుండా ఉంటే వెంటనే అగ్రికల్చర్ అధికారులను సంప్రదించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో రైతులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కార్వేటినగరం:** మండలం లోని కోటర్వేడు గ్రామం, కోటర్వేడు దళిత వాడ, బత్తులూరులో బుధవారం ఏర్పాటు చేసిన 'రైతన్నా మీకోసం'కు రైతుల నుంచి విశేష స్పందన లభిం చిందని ఎమ్మెల్యే సోదరులు వీఎం రాజా అన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ గురించి ప్రతి రైతు ఇంటికీ వెళ్లి వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్యాం ఛైర్మన్ అన్నామలై, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీరాజు, మండల ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి, కోటర్వేడు బూత్ కన్వీనర్ చంద్రమోహన్, యువ నాయకుడు పొద్దుటూరు రాజా, సుమన్, ఏసు, జోసప్, సురేష్ కుమార్, వేలాయుధం, ఎం సుబ్రహ్మణ్యం, దేవ పాల్గొన్నారు.


కార్వేటినగరంలో

**కుప్పం:** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబశివం పేర్కొన్నారు. రైతన్న మీకోసంలో భాగంగా బుధవారం కుప్పం మండలం అడవి బూదుగూరు, మల్లనూరులో రైతుల వద్దకు వెళ్లి కరపత్రాలు అందించి సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించా లన్నారు. ఈ కార్యక్రమంలో కడ మెంబర్ రామచంద్ర, రాష్ట్ర డైరెక్టర్ శరవణ, మణి, కనకరాజు, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, కో క్లస్టర్ భూషణ్, గాయత్రి, మోహన్, దాము, కృష్ణమూర్తి, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, రమేష్, గణేష్ రైతు సంఘం అధ్యక్షుడు చిట్టిబాబు, పాల్గొన్నారు.


తవణంపల్లిలో

**తవణంపల్లి:** అన్నదాత సుఖీభవ, రైతన్నా మీకోసం పథకాల ప్రచారంలో భాగంగా కారకంపల్లిలో బుధవారం పత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఒడ్డుపల్లి భాస్కర్ నాయుడు గ్రామంలోని ప్రతి రైతును ప్రత్యక్షంగా కలుసుకుని కరపత్రాలు అందించారు. రైతుల కష్టనష్టాలు, సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తవణంపల్లి సింగిల్ విండో చైర్మన్ అమరేంద్ర నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ చిట్టెమ్మ, బూత్ కమిటీ అధ్యక్షులు మధు, మేడిపల్లి సుధీర్ నాయుడు, పార్టీ నాయకులు శ్రీనివాస్, లోకనాథ నాయుడు, మహాదేవ నాయుడు పాల్గొన్నారు.

**కుప్పం:** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబశివం పేర్కొన్నారు. రైతన్నా మీకోసంలో భాగంగా బుధవారం కుప్పం మండలం అడవి బూదుగూరు, మల్లనూరులో రైతుల వద్దకు వెళ్లి కర పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కడ మెంబర్ రామచంద్ర, రాష్ట్ర డైరెక్టర్ శరవణ, మణి , కనకరాజు, క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాసులు, కోక్లస్టర్ భూషణ్, గాయత్రి, మోహన్, దాము, కృష్ణమూర్తి, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, రమేష్, గణేష్ రైతు సంఘం అధ్యక్షుడు చిట్టిబాబు పాల్గొన్నారు.